
# హృదయగీతం

దాసరి శిరీష



**ఆ సిమెంట్ బెంచీ మీద వెనక్కి వాలి పుస్తకం తెరిస్తే చాలు ఆనంద్‌కి గొప్ప ఉత్తేజం కలుగుతుంది. రంగుల స్వప్నాలు చుట్టూ విహరిస్తూంటాయి. పచ్చగా కళకళలాడే ఆ పార్క్ ప్రశాంతతకి నిలయంలా ఉంటుంది. ఆదివారాలు తప్ప మామూలు రోజుల్లో జనం తక్కువే. అప్పుడే మొక్కలికి నీరు పెట్టినట్టున్నారు. వీటిలో తడిసి గాలికి తలలూపుతున్న రంగు రంగుల పూలూ ఆకులూ వింత పరిమళాన్ని వెదజల్లుతున్నాయి.**

సరయిన అడ్రెస్‌లేని తనలాంటి వాడికి ఈ పార్క్ సేద దీర్చే స్నేహితుడు లాంటిది. ఈ పరిసరాలన్నీ తన నేస్తాలే. కవిత్వం గూడా వస్తోందా తనకి నవ్వుకుంటూ పుస్తకం తెరిచాడు. చదువులో ఓ గంట మునిగి తేలాక కళ్ళు మూసుకుని ఎప్పటిలా నిట్టూర్చాడు.

ఆ నిట్టూర్పులో ఓ బరువైన గతం...మళ్ళీ భవిష్యత్ గురించి అపారమైన నమ్మకం రెండూ ఉంటాయి. నీరెండకి మెరుస్తున్న చెట్లనూ తన్మయంగా చూస్తూంటే పిల్లలు కేరింతలతో బాణాల్లా దూసుకొచ్చారు.

ఇంకొక వైపు వీధి పిల్లల్లా అనిపించే మరికొంత మంది పిల్లలు హడావుడిగా మాట్లాడుకుంటూ....మధ్య మధ్య ఏవో ఏరుకుంటూ తిరుగుతున్నారు. చిన్న చిన్న దొంగతనాలకి కూడా సాహసిస్తుంటారు.

అందరూ పిల్లలే. కాని పుట్టగానే అందరి జీవితాలూ పరిమళించవు.

''ఏమీ ఎరుగని పువ్వుల్లారా ఐదారేడు పాపల్లారా'' శ్రీశ్రీ పంక్తులు గుర్తుకొచ్చాయి.

ఎంతమంది ఎన్నిరకాలుగా వాపోయినా సాంఘిక వ్యవస్థ ఎంత బలంగా కర్కశంగా ఉంది? ఎన్ని వ్యత్యాసాలు? అవరోధాలు....?

ఎవరి సెల్‌లోనో గాని పాత పాటలు శ్రావ్యంగా వినిపిస్తున్నాయి. ఈ రోజుకీ చదువు చాల్లే అనుకుని ఒళ్ళు విరుచుకున్నాడు. పిల్ల తెమ్మెర పలకరించింది.

సరదాగా అందరినీ గమనిస్తుండగా దూరంగా వస్తున్న జంట కంటి నిండుగా అనిపించారు. నిండుగా హుందాగా ఉండే ఆ జంటని చూడగానే అతని కళ్ళు మెరుస్తాయి. ఏం కబుర్లుంటాయో మరి? వాళ్ళిద్దరూ చిరునవ్వు చిందిస్తూ ఒక్కోసారి పార్క్ చుట్టూ రౌండ్స్ వేస్తూ మాట్లాడుకుంటారు. లేదా బెంచీ మీద కూలబడి తాపీగా... అనర్గళంగా 'సంగీతం, సాహిత్యం, రాజకీ

యాలు అన్నీ చర్చించుకుంటూంటారు.

వృద్ధాప్యం ఇంతందంగా కులాసాగా ఉంటుందా? ఉండొచ్చు అనిపిస్తుంటుంది. వాళ్ళ మొహాల్లో కాంతిని చూస్తుంటే. వెంటనే తన ప్రేమి కురాలు సరిత జ్ఞాపకం వస్తుంటుంది. దూరపు బంధువే తనకి. ఆమెదీ అంతంత మాత్రం జీవితమే తనలాగా. వయస్సు మీరిపోతుందే అంటూ పెళ్ళి గురించి పోట్లాడుతుంటుంది.

తన రోటీన్....వ్యవసాయ కుటుంబంలో పుట్టి ప్రభుత్వ స్కాలర్‌షిప్‌తో ఎలాగో పిజీ వరకూ లాగించిన తనకు భవిష్యత్ గురించి అంతులేని బెంగ.

ప్రేమని గురించి తీయని కలలు కనడానికి తీరిక లేదు. పైగా పార్ట్‌టైం జాబ్స్....హోం ట్యూషన్స్ తనకి. ప్రభుత్వం స్టడీ సర్కిల్ ద్వారా ఇచ్చే ఫ్రీకోచింగ్ తీసుకుంటూ పట్టుదలగా గ్రూప్ వన్, గ్రూప్‌టూ, బ్యాంక్ ఆఫీసర్స్...ఏదంటే అది చదువుతూ పోటీ పరీక్షల గురించి సతమతమవ డమే సరిపోతోంది.

వాచ్‌మేన్ విజిల్ వేసుకుంటూ వస్తున్నాడు. ఈ రోజు కింక చాలన్నట్లు అందరూ లేచి నడుస్తు న్నారు. బయటకొచ్చి కారెక్కుతున్న ఆ జంటని కుతూహలంగా చూశాడు. ఆయన డ్రైవింగ్ సీటులో కూచుని ఆమె జోక్‌కి హాయిగా నవ్వుతు న్నాడు.

''అదృష్టవంతులు మెల్లగా మెస్ వైపు దారితీ శాడు.

ఎప్పటికి ఈ కలలు నిజం అవుతాయో? మెస్‌లో భోంచేసి రూమ్‌కి వెళ్ళే వరకూ తన తల్లీ ఆమె పడే కష్టం.... తన ఊరూ అన్నీ పదే పదే జ్ఞాపకం తెచ్చుకున్నాడు. గుండె బరువెక్కింది. ఎప్పటికో నిద్రలోకి జారిపోయాడు. నిద్రలో ఎన్నో కలలు.

***

సన్నగా తుంపర పడుతోంది. తన ట్యూషన్స్ ముగించుకుని సరాసరి పార్క్ దగ్గరకి వచ్చేశాడు. వర్షపు జల్లులో తలలూపుతున్న క్రోటన్ పొదలనీ రంగు రంగుల పూల మొక్కలనీ పరామర్శిస్తూ మెల్లగా పాడుకుంటూ చిన్న గుట్ట దగ్గరకొచ్చి కూల బడ్డాడు. ఎక్కువ మంది ఇంకా రాలేదు. లాన్ దగ్గ రున్న ఆ సిమెంట్ బెంచీ మీద మెరూన్ రంగు చీర కొంగు కప్పుకున్న ఆమె కనబడింది. సార్ రాలేదు... అప్పుడప్పుడు రారు. అయినా ఆమె తరచూ వస్తారు. ప్రకృతిని ఆస్వాదించడం ఆమెకీ చాలా ఇష్టమనుకుంటా. దూరంగా జారుడు బల్ల మీద



జారుతున్న పిల్లల్ని తదేకంగా చూస్తోంది. ఆమె గూడా ప్రకృతిలో భాగమయింది.

మనిషికి డబ్బు చాలా అవసరమే. ఆ తర్వాత మనస్సుని రంజింపజేసే విషయాలు చాలా ఉంటాయి. మంచి స్నేహితులూ, మంచి పుస్తకాలు...అసలు రవి యూనివర్శిటీలో పరిచయం అవకపోతే ఈ మాత్రం ప్రపంచాన్ని అర్థం చేసుకునే జ్ఞానం తనకుండేదిగాదు. ఎంత సాహిత్యాన్ని తనకి పరిచయం చేశాడు! ఎన్ని అభిరుచులు అలవాటు చేశాడు! రవీ?

ప్లాస్టిక్ కవర్‌లో పుస్తకాలు తీసి తెరిచాడు. ఎందుకో ఏకాగ్రత తగ్గుతోంది. తనకు తాను తిట్టుకుంటూ చదవడం ప్రారంభించాడు. ఈ చదువూ.... ఓ మంచి ఉద్యోగం...ఇందులో విజయాన్ని సాధించడం లేకపోతే తానెప్పటికి సమాజంలో సరిగ్గా నిలబడలేడు. ఇంకే దారీ ఉండదు. ప్రభుత్వం ద్వారా పోటీ పరీక్షలకి ఉచితంగా స్టడీ సర్కిల్‌లో ఇచ్చే కోచింగ్ తనకి ఎంతో ఉపకరించింది.

ఈ పరీక్షలు....టపటపా చినుకులు వచ్చి వర్షం పెరిగింది. అందరూ అప్పటికే పరిగెత్తుతున్నట్లు వెళ్ళిపోయి గేటు దాటారు. ఆనంద్ ప్లాస్టిక్ కవర్ తల మీద పెట్టుకుని నడుస్తూ ఖంగారుగా ''అరెరే'' అంటూ పరిగెత్తాడు. గేటు దగ్గర మెట్లెక్కబోతూ ఆమె జారిపడిపోయింది. లేచే ప్రయత్నం చేస్తూ బాధని పళ్ళ బిగువునా బిగపడుతూంటే గేట్‌మేన్ పరిగెత్తుకొచ్చాడు. అప్పటికే ఆనంద్ ఆమెని లేవదీసి ఆసరాగా నిలబడ్డాడు. ''అమ్మా ఇంటికి ఫోన్ చేయండి'' గేట్‌మేన్ హడావుడిగా అన్నాడు. ఆనంద్‌కి ఖంగారుగా ఉంది.

వద్దన్నట్టు తలాడించి ''ఒక ఆటో పిలువు బాబూ'' అంది. అతి కష్టం మీద ఆటో వచ్చాక ఆమెని ఎక్కించి ఆనంద్ డ్రైవర్ పక్కనే కూచున్నాడు. ఆమెతో పరిచయం ఉండడంతో గేట్‌మేన్ చాలా బాధపడుతూ సాగనంపుతూ తన ఉద్యోగాన్ని తిట్టుకున్నాడు.

ఇంత ధైర్యం, వివేకం గల స్త్రీకి ఈ బాధేమిటి? ఆమె మూలుగు వింటూ ఆనంద్ ఆందోళనగా చూశాడు. ఆటో డ్రయివర్ సహాయంతో ఆమెని ఇంట్లో దీవాన్ మీద పడుకోబెట్టి బయటకొచ్చి డ్రయివర్‌కి డబ్బులిచ్చేశాడు. జేబు ఖాళీ అయింది. ఆ సందర్భంలోనూ గుండె గుభేలుమంది. తమాయించుకుని లోపలికి వెళ్ళి మంచినీళ్ళు తీసుకొచ్చి పట్టించాడు. బాధ వల్ల ఆమెకి చిరుచెమట్లు పట్టాయి. భరిస్తోంది.

''థాంక్సండీ'' ముక్తసరిగా అంది.

''అమ్మా మీరేదయినా ఫోన్ నెంబర్స్‌వ్వండి. చేస్తాను. సార్ ఊళ్ళో లేరా?'' ఆత్రంగా అడిగాడు.

''అదిగో అక్కడున్నారు'' పైకి చూపిస్తూ నిర్వేదనగా అంది.తర్వాత మెల్లగా నవ్వింది.

అదను దిగ్భ్రాంతిగా చూశాడు. ఒక్కసారిగా జాలి ముంచుకొచ్చింది. మరి....మరి....అతని సంస్కారం ఇంకే ప్రశ్నలూ అడగనీయలేదు. సౌకర్యంగా అధునాతనంగా ఉన్న ఆ ఇల్లు వారి ఆర్థిక స్థాయిని తెలియజేస్తోంది. కాని చుట్టూ పలికే మనుష్యులే కరువయ్యారు. ఎలా మరి? తనేం చేయగలడు!

''మీకు దగ్గర స్నేహితులూ...బంధువులూ...''

''ప్రస్తుతం అంత ఆత్మీయులు ఎవరూ లేరు నాకు. ఉన్న కొద్ది మంది వాళ్ళ పిల్లల దగ్గరున్నారు. అదీ ఫారిన్‌లో.

''పైన అద్దెకున్నవాళ్ళు...''

''వాళ్ళు ఊరెళ్ళారు. ఆ అబ్బాయి అప్పుడే వచ్చుండడు'' ఆమె పక్కకి వత్తిగిలి ఆనంద్‌ని చూసి అదో రకంగా నవ్వింది. చక్కని పలువరస. చురుకైన చూపులు. వత్తుగా నల్లగా ఉన్న తలకట్టు. రబ్బరు బ్యాండ్‌లో బిగించబడి ఉంది. అరవైయేళ్లు దాటిన ఆమె నిండుగా స్నిగ్ధంగా ఉంది. ఇటువంటి కుటుంబాలతో డీల్ చేయడం అలవాటు లేని ఆనంద్‌కి బెరుగ్గా, భయంగా ఉంది.

''ఎవరయినా వస్తే నేనూ...''

''ఫర్లేదు వెళ్ళిపొండి. ఇంకో గంటలో వంటావిడ వస్తుంది.''

అతను బయటకొచ్చి నిలబడ్డాడు. లోపలికి వస్తున్న యువకుడ్ని చూసి ప్రాణం లేచి వచ్చినట్టయి పరిస్థితి వివరించాడు. ''ఇప్పుడేం చేద్దాం సార్!' ఆదుర్దాగా అన్నాడు.

అతను అరెరెరే అంటూ విని అప్రసన్నంగా మొహం పెట్టాడు. ఆమె మోస్ట్ ఇండిపెండెంట్. ఎవరినీ నమ్మదు. అయినా ఇంకో గంటలో నాకు ట్రయిన్. ఊరెళ్ళాలి. చకచకా మెట్లెక్కి పైకి వెళ్ళాడు. ఆనంద్ ఇది గాదు పని అని ఎక్కడైనా డాక్టర్స్ బోర్డులుంటాయేమో అనుకుంటూ రెండు వీధులు తిరిగి ఓ కుర్ర ఫిజీషియన్‌ని పట్టుకున్నాడు. అతను క్లినిక్ కట్టేసి ఆనంద్‌తో పాటు వచ్చాడు.

సెల్‌ఫోన్ మాటాడుతున్న యామిని అడుగుల చప్పుడు విని కళ్ళు తుడుచుకుంటూ వీళ్ళ వైపు తిరిగింది. అలసటగా ఉంది మొహం. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. డాక్టర్ ''కాలు చాపండమ్మా'' అని నొక్కి చూశాడు. ''అమ్మా'' అని ఆమె అరవడంతో ''ఎక్సరే తీయించండి. హెయిర్ లైన్ ఫ్రాక్చర్ ఉండొచ్చు. కాలు వాచింది. ఇప్పటికి ఈ పెయిన్ కిల్లర్ తెచ్చి వేయండి'' అంటూ లేచి నిలబడ్డాడు. ఆయన వెనక వెళ్ళబోతూ ''అమ్మా, డాక్టర్‌గారి ఫీజు'' అన్నాడు సిగ్గుగా. ఆమె నొచ్చుకుంటూ దూరంగా ఉన్న హ్యాండ్ బ్యాగ్ అందుకుంది. జిప్ తెరిచింది.

''ఒక్క వందవ్వండి చాలు. ఆయన్ని పంపించి వస్తాను. ఆ...ఇంకో పది రూపాయలివ్వండి మీకు టాబ్లెట్ తెస్తాను'' అన్నాడు. ఆమె అయ్యో అనుకుంటూ ఆడబ్బులిచ్చి, ఇందాక ఆటోకి కూడా అంది జాలిగా.

''వద్దమ్మా మళ్ళీ వస్తాను'' అతను డాక్టర్ ఫీజిచ్చి టాబ్లెట్స్‌కి వెళ్ళాడు. తిరిగొచ్చేసరికి వంటామె లక్ష్మి వచ్చి బ్రెడ్ కాలుస్తోంది. అమ్మయ్య అనుకుని కొంచెం జాగ్రత్తగా చూసుకోమని చెబుదామని ఆమెని పిలిచాడు.

''అయ్యో, నా కూతురు బాలింతరాలు. మా ఆయన గూడా ఊరెళ్ళాడు. మీరే రండయ్యా లేదా నా సిన్న కూతుర్ని అమ్మకి తోడుగా పంపుతాను'' అంది బ్రతిమాలుతున్నట్టుగా.

''ఎవరూ వద్దు లక్ష్మి. బాబు ఈ రాత్రికి నేను మానేజ్ చేసుకోగలను మీరెళ్ళండి'' అంది బింకంగా.

''మీకు ఫోన్ చేస్తానమ్మా. అవసరమయితే పిల

## ఓ అపురూప వాక్యం



ఓ సాయంత్రపు వేళ
నేనో కవితాకాశమై
వివిధ భావాల వర్ణ శబలతలను
పులుముకుంటూ....
రాగరంజితమై పోతుంటాను.
గుండె మల్లెపొదగా మారి
అరవిచ్చిన భావాలతో
తీయని పరిమళమై సోలి పోతుంటుంది!
పదాల పూమొగ్గల్ని కోసుకుంటూ
వో చిక్కని కవితా వాక్యాన్ని అల్లుకుంటాను!
ఆ వాక్యం రస మకరందాలొలుకుతూ
సాహితీ ఝుంకారాల కాహ్వాన గీతమౌతుంది!
ఒక్కోసారి అద్దంలా నన్ను ప్రతిబింబించే శబ్దం కోసం
అనేక శబ్దరాసుల్ని తవ్వుకుంటుంటాను!
ఆ శబ్దం ఉజ్జ్వల కాంతులీనే దీపకళికై
వెలుగు తోరణాల వాక్యమై ప్రకాశిస్తుంది!
ఒకోసారి ఆ వాక్యమే... శ్రావణ మేఘాలను మోసే
కళ్ళపై శరత్కాలపు పండు వెన్నెలలు కురిపిస్తుంది!
తల్లడిల్లిపోయే హృదయాన్ని
గుండె కత్తుకుంటూ.... తప్పిపోయిన చైతన్యాన్ని
వేలు పట్టుకు నడిపిస్తుంది!
ఆ వాక్యమే స్పందించే నాగుండె నాదమై
ధ్వనిస్తూ.... నన్ను బతికిస్తుంది!
ప్రసవ వేదన ననుభవిస్తూ నామేథో గర్భాన్ని
చీల్చుకొని జన్మించిన యీ వాక్యం
తాను జన్మించిన ప్రతిసారీ
తానో కన్న తల్లై నాకు పునర్జన్మనిస్తుంది

-ఎం.బి.డి.శ్యామల

సెల్: 99497 74818

వండి. ఆనంద్ నమస్కరించి బయటకొచ్చాడు. కద లడానికి మనస్కరించడం లేదు. హఠాత్తుగా అత నికి ఆకలి గుర్తుకొచ్చింది. ముందు భోజనం చేయాలి అనుకుంటూ మెస్‌కి బయల్దేరబోయాడు. లోపల్నించి లక్ష్మి వచ్చి "ఆయమ్మ శానా మొండిది. నా మాటిని పదంటికి మీరు రండయ్యా" అని రహ స్యంగా చెప్పి మళ్ళీ లోపలకెళ్ళిపోయింది.

వర్షం సన్నగా పడుతూనే ఉంది. సగం దూరం వెళ్ళాక తన పుస్తకాల కవర్ అక్కడే మర్చిపోయా డని గుర్తుకొచ్చింది. ఇదీ ఒకందుకు మంచిదేలే అనుకుని మెస్‌లో భోజనం చేసి రూమ్‌కి వెళ్ళాడు. వాళ్ళంతా మరీ గొడవ చేయకుండా కార్డ్స్ ఆడుతు న్నారు. కాస్సేపు నడుం వాల్చి సరదాగా ఆట గమ నించాడు. ఇంతలో రూమ్‌లో నాగరాజు సెల్ మోగింది. ఆనంద్‌కి అయ్యో యామినిగారి ఫోన్ నంబరయినా తీసుకోలేకపోయానే అనిపించింది. కాస్సేపున్నాక ఇంకుండలేక బయల్దేరి ఆ గుమ్మం ముందు వాలాడు. ఆమె అటువైపు తిరిగి కార్డ్‌లెస్ ఫోన్‌లో మాటాడుతోంది.

"నువ్వు తప్పకుండా వస్తావనుకున్నాను. అందుకే ఇంకెవరికీ కబురు చేయలేదు. ఎయిర్‌పో ర్ట్‌లో ఉన్నావనుకుంటే..సారీ నీ ప్రోగ్రాం కాస్త ముందుకు జరిగింది కదూ..."

ఆనంద్ సంకోచంగా అక్కడే నిలబడిపో యాడు.

అవతల ఫోన్‌లో ఏం మాటాడారో గానీ ఈమె గొంతు రుద్ధమయింది. "అవును నాకు నేనే ఒంట రితనం కోరుకున్నా. సంవత్సరాల తరబడీ అలాగే ఉన్నాను. కాని ఇప్పుడిదే శిక్షలా అనిపిస్తోంది...భ యంగా ఉంది" యామిని గొంతు జీరబోయింది. అవతల వ్యక్తి ఇంకేం చెప్పారో అలాగే అని తలూపి ఫోన్ పెట్టేసింది. భారంగా నిట్టూర్చి వెల్లకిలా పడు కుంది. అంతా గమనించిన ఆనంద్ మనస్సు ద్రవించింది. ఇంత గంభీరంగా ఉండే మేడమ్‌కి అవతల పెద్దమనిషి ఎంతో సన్నిహితులయి ఉండాలి. పాపం ప్రయాణం తప్పనిసరయి ఉండాలి. రావడానికి వీల్లేని పరిస్థితి. అతనికి హఠా త్తుగా ఆవేశం ముంచుకొచ్చింది. లోపలికొచ్చాడు.

"అమ్మా, మీరు నన్ను నమ్మండి మీ భారం నా మీద వేయండి. రేపు అన్నీ సరిచేసుకుందాం. మీరంత బేలగా మాటాడవద్దు. దేనికి బెంగప డొద్దు. మేము ఉన్నాం."

ఆనంద్ మాటలకి ఆమె పెదవులు చిరున వ్వుతో విచ్చుకున్నాయి. హఠాత్తుగా ఎగిసిపడిన కెర టంలా ఆ కుర్రతనం ఆవేశం యామినికి నవ్వు తెప్పించింది. వాత్సల్యం పెల్లుబుకింది. అంతకు ముందు విలవిలాడిన హృదయం ఆ మాటలతో శాంతించింది. చల్లగాలికి మేఘం వర్షించినట్లు జారిపడబోయిన కన్నీళ్ళు ఆపుకుని ఆ వంటింట్లో అన్నీ తెలుస్తూనే ఉంటాయి. నా కోసం మంచి కాఫీ చేసుకు రావూ!" ఆప్యాయంగా చూసింది.

ఇద్దరి మధ్యా ఉన్న మొహమాటపు తెర కాస్త పక్కకు జరిగింది. కాఫీలో బిస్కట్స్ ముంచుకుని తింటూ అతని వివరాలడిగి తెలుసుకుంది. తన స్థితిగతులన్నీ ఏమీ దాచకుండా నిస్సంకోచంగా చిరునవ్వుతో ఆనంద్ వివరించిన తీరు యామిని మనస్సుని కదిలిం చింది. ఏం జీవితాలో! ప్రతి మనిషికీ పోరాటమే.

ఈ అనుభవం తనకి బాధాక రమే. కాని పార్క్‌కి వచ్చే ఈ యువ కుడు ఇప్పుడు తనకి తోడవడం ప్చ్....ఏమిటో ఇదంతా....ఏ కొంచెం కదిలినా కాలు కలుక్కుమంటోంది. అయినా ఈ అబ్బాయి కబుర్లు ఈ సమయంలో కొంచెం ఓదార్పుగా ఉన్నాయి.

"అబ్బ ఎన్ని మంచి పుస్తకాలు న్నాయి మేడమ్" గ్లాస్ డోర్స్‌లో పుస్త కాలు పరికిస్తూ సంభ్రమంగా అన్నాడు.

"ఏం నువ్వు చదువుతావా! ఈ కాలం పిల్లలకి చదివే అలవాటింకా ఉందా?"

"మీరన్నది నిజమే గాని యూని వర్శిటీలో మిత్రుల వల్ల నాకు మంచి అభిరుచులు వచ్చాయి. పాత పాటలు వినడం, సభలూ, సాహితీ చర్చ లూ...అబ్బో అవన్నీ బంగారు్రోజులు అంతే కాదు ప్రకృతిలోని పయనిం చడం మరీ ఇష్టం. అసలే పల్లెటూరి వాడ్ని. పచ్చదనం చూడకపోతే నిలవ లేను!"

"ఓ.. వెరీగుడ్.. నేను నా స్టూడెం ట్స్‌కి ఇవే విషయాలు..."

"మీరేం చేసేవారు?"

"పాలిటెక్స్ లెక్చరర్‌గా ఐదేళ్ళ క్రితం రిటైర య్యాను. ఆయన రెవిన్యూ డిపార్ట్‌మెంట్. అయినా ఇద్దరి మనో ప్రపంచాలు వేరు" నవ్వింది. "అయినా పాపం మంచివాడేలే. కాని ఏమిటో...."

"మీకిన్ని విషయాలెలా తెలుసు? ఏ విషయం మీదయినా సాధికారంగా మాట్లాడగలరు."

"స్టూడెంట్‌గా ఉన్నప్పుడు ఏర్పడిన జిజ్ఞాసనీ, అభిరుచుల్నీ జాగ్రత్తగా జీవితాంతం కాపాడుకోగలి గితే ఎప్పుడూ ఫ్రెష్‌గా ఆనందంగా ఉండగలుగు తాము. అందంగా జీవిస్తాము!" సముద్రంలా గంభీరంగా ఉండే యామిని తనకో శ్రోత దొరకడం ప్రవాహంలా మారి ఎన్నెన్నో విషయాలు మాటా డింది. అలా మాటాడుతూనే నిద్రలోకి జారిపో యింది.

ఆమెతో అన్ని సంగతులు చెప్పించుకున్నం దుకు చాలా గర్వంగా ఫీలయ్యాడు ఆనంద్.

ఆ మర్నాడు యామిని కాలు ఎక్సరే తీయిం చడం, ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో కట్టుకట్టించడం జరిగిపోయింది. కొంతకాలం బెడ్‌రెస్ట్‌తో త్వరగానే నయం అవుతుందని డాక్టర్ ధైర్యం చెప్పారు. రాత్రి పూట వంటామె పడుకునేలా, ఆమె రాని రోజు తను ఉండేలా ఏర్పాటుచేసి అవసరం అయిన ప్పుడు వచ్చేలా ఒక డ్రయివర్‌ని మాటాడిపెట్టాడు. పగలు చాలా సమయం ఆమెకి అందుబాటులో ఉండి ప్రిపేర్ అవుతుండేవాడు. ఊళ్ళో ఉన్న తల్లిని తీసుకొచ్చి ఈమెకి సహాయంగా ఉంచితే బావుం టుంది కదా అనుకునేవాడు కాని కొన్ని దూరాల ని...అలా పాటించడమే మంచిదని తన జాగ్రత్తలో తను ఉండేవాడు. ఆమె పిల్లలు తరచూ ఫోన్స్ చేస్తుండేవాడు. ఆనంద్‌కి పదే పదే థాంక్స్ చెబు తూండేవాడు.

అయినా సమయం చిక్కినప్పుడల్లా ఇద్దరి మధ్యా సంభాషణ సజావుగా సాగిపోతుండేది. ఆమెతో మాటాడడం పెద్ద ఎడ్యుకేషన్ అనుకునే వాడు. ఆరాధనగా ఆమె అంతట ఆమె చెప్పే తను పుట్టక ముందు ఉన్న సమాజం గురించీ, దేశం పరి స్థితుల గురించీ ఆసక్తిగా వింటూ మధ్య మధ్య ప్రశ్నలు వేసేవాడు.

రోజులు చైతన్యవంతంగా సరదాగా గడిచిపో తున్నాయి. ఎవరో కొంత మంది తప్ప ఆమెని చూడడానికి ఎక్కువ మంది రాలేదు.

"ఆల్వేస్ ఐ వాంట్ టు కీప్ మై ప్రైవసీ" సగ ర్వంగా అనేది.

ఆనంద్‌కి ఒళ్ళు మండేది. తమ గ్రామాల్లో ఏం జరిగినా జనం మూగిపోతారు. ఇక్కడ...పనికిమా లిన నిర్లిప్తత...బెట్టు....

"నాకన్నీ స్వంతంగా చేసుకోవడం అలవాటు. ఎవరి మీదా ఆధారపడను. ఇబ్బందిపెట్టను."

"బహుశా నమ్మను " అంటూ బావుంటుం


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్: 040-23747777 , 9391999999



FREE online Registration &
Free search
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | |
|---|---|
| అమీర్‌పేట | నెల్లూరు |
| కూకట్‌పల్లి | తిరుపతి |
| దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు |
| విజయవాడ | (చెన్నయ్) టి.నగర్ |
| గుంటూరు | బెంగుళూర్ |
| తెనాలి | సేలం |
| విశాఖపట్నం | మధురై |
| రాజమండ్రి | వెల్లూరు |
| కాకినాడ | తిరుచి |
| ఖమ్మం | పాండిచ్చేరి |
| ఒంగోలు | ఈరోడ్ |
| | ఏలూరు |

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

దేమో మనస్సులో అనుకునేవాడు ఆనంద్. విశాలమైన ఇల్లు. ఒక గది తనలాంటి పేదవారికిచ్చి కాస్త ఉద్ధరించవచ్చుగా! అప్పుడప్పుడు ఆశ కలిగేది.

ఆమెది విలక్షణమైన వ్యక్తిత్వం. ఆరోపణలు చేయడం సబబు కాదు తనని తాను తిట్టుకుని మనస్ఫూర్తిగా ఆమెకి సహాయపడి త్వరగా కోలుకునేలా చేశాడు. ఆత్మీయత పెరిగినా ఏదో కనబడని దూరం తనని భయపెడుతూనే ఉంటుంది. అయినా ఆమెతో చర్చలూ, సంభాషణలూ పెద్ద ఊరట. తన బాధలు తనకున్నాయి.

హఠాత్తుగా మనస్సుకో గాయం తగిలింది. తన ప్రేమికురాలు తన కోసం ఎదురుచూడలేక ఓ ఉద్యోగస్తుడ్ని పెద్దవాళ్ళు చూసిన సంబంధం చేసేసుకుంది. అదో పెద్ద షాక్. బాధతో తల్లడిల్లి ఆమెకు చెప్పాడు. యామిని ఓదార్చింది.

''జీవితంలో అన్నీ అనుకున్నట్టే జరగవ్. నీకింకా మంచి భవిష్యత్ ఉంది. ఏమీ బెంగపడొద్దు'' ప్రోత్సాహకరంగా మాటాడింది.

అగమ్యగోచరంగా ఉన్న పరిస్థితిలో గ్రూప్ టూ ఇంటర్వ్యూలో సెలక్టయినట్లు తెలియడం...పెన్నిధి లభించినట్టయింది. గుంటూరు జిల్లాలో పోస్టింగ్ అన్నారు. ఆనంద్, అతని తల్లి శాంతమ్మ సంతోషానికి పట్టపగ్గాలులేవు.

యామిని చెయ్యి విరగ్గొట్టుకున్నట్టయింది. ''చాలా సంతోషం. ఆనంద్ నువ్వు ఇంక దూరమయిపోతావ్'' విరక్తిగా నవ్వింది.

''లేదమ్మా, అయినా కొన్ని రోజులు ట్రయినింగ్ ఇక్కడే అనుకుంటా...అనునయంగా అన్నాడు. ఆమె కల్లోలం అర్థం చేసుకోగలడు.

ఆ తర్వాత ''ఎవరి స్థావరాలకి వాళ్ళు చేరవల్సిందే కదా! మళ్ళీ నీ పెళ్ళి...భార్యా...పిల్లలూ...ఈ బంధాలలో పాత బంధాలు...వెనక్కి జరిగిపోతాయి. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

''అమ్మా'' కంపిస్తున్న స్వరంతో ఆర్తిగా పిలిచాడు. కన్నీళ్ళు తుడవాలనిపించింది.

''పిల్లలున్నా విదేశాల్లో స్థిరపడిపోతున్నారు. ఆ ఇద్దర్నీ అమెరికా పంపేవరకూ మా ఆయనకి నిద్రపట్టలేదు. ఇప్పుడు ఆయన లేడు. వాళ్ళిద్దరూ నాకు దూరంగా...నాకెన్ని మంచి అభిరుచులున్నా ఈ ఒంటరితనాన్ని ఎలా పోగొట్టుకోగలను? ఎవరికెవరో తెలియనంత దూరాలా! ఏం సాధించాం మాలాంటి వాళ్ళం?''

ఆనంద్ సానుభూతిగా చూశాడు. ఆమె మళ్ళీ అంది. ''మా వయస్సు వాళ్ళు నా స్నేహితులు చాలా మంది పాపం...మమకారాలు చంపుకోలేక సగం రోజులక్కడా, సగం రోజులిక్కడా గడుపుతున్నారు. లేదా దిక్కులేని వాళ్ళయిపోతున్నారు'' ఆవేశపడిందామె.

''అందుకు ముందు పెద్దవాళ్ళే కదమ్మా కారణం. వాళ్ళ ఆశలన్నీ యువతరం మీద రుద్దేసి...''

''నిజమే నా జీవితమే ఉదాహరణ. ఆరోజుల్లో నేను గూడా ఆ చట్రంలో బిగుసుకుని ఎదిరించలేక తిన్నగా ఆలోచించలేక ఈ పరిస్థితులకి తలవంచాను'' ఆమె బాధనీ, సంఘర్షణనీ గమనిస్తున్న ఆనంద్ అప్పుడే ఓ నిర్ణయానికి వచ్చేశాడు. ఆమె నిర్విచారంగా చాలా కాలం బ్రతికేలా తను తోడ్పడాలి.

సంవత్సర కాలం గిర్రున తిరిగిపోయింది. తల్లి శాంతతో కలిసి ఉంటున్న ఆనంద్ రంగారెడ్డి జిల్లాకి వచ్చేశాడు. యామిని ఉండే కాలనీ దగ్గరే ఇల్లు తీసుకున్నాడు. తరచూ కలవడం వల్ల శాంతమ్మకి గూడా ఆమె దగ్గర చనువేర్పడింది.

''ఏంటమ్మా అమ్మ మెచ్చితేనే గాని చేసుకోనంటున్నాడు. మా వాళ్ళల్లో గూడా సదూకున్నోళ్ళు... అందగత్తెలూ ఎంతో మంది ఉన్నారు కదమ్మా. ఏ ఫోటోనీ సరే అనడం లేదు మీరు'' నిష్ఠురంగా, ఆందోళనగా అంది.

''ఆనంద్‌కి తగ్గ జోడీ కావద్దా! చూద్దాం అయినా అప్పుడే ఏం తొందర?'' చిన్నగా నవ్వేది.

''తొందరా! ముప్ఫయి నిండుతున్నాయమ్మా ఆడికి!''

యామిని ఆ విషయం సీరియస్‌గా పట్టించుకునేది కాదు. వద్దు వద్దనుకున్నా ఆనంద్ మీద ఆధారపడడం ఎక్కువయింది. తనుచాలా అభిమానించే మిత్రుడు మూర్తికి హార్ట్ ఎటాక్ రావడంతో న్యూజెర్సీలో అతని పిల్లల దగ్గరే ఉండిపోయాడు. ఆ వియోగ వెలితి బాధిస్తూనే ఉండేది ఆమెని.

స్త్రీలంటే యామినిగారిలా క్రమశిక్షణతో కుదురుగా ఉండాలి. పొదుపుగా ఉండాలి. మేధాశక్తి పెంచుకోవాలి. ఇవీ ఆనంద్ ఆలోచనలు. గతించిన ప్రేమ అప్పుడప్పుడూ మనస్సుని గుచ్చుతున్నా... తనూ జీవితంలో అలసిపోయాడు. ఓ తోడు కావాలనిపిస్తోంది. కాని యామిని అమ్మకి ఏ సంబంధమూ నచ్చదు. ఆమె సెలక్షన్ మీద తనకి చాలా నమ్మకం. కాని ఆమెకి తన ఆత్రుత అర్థం కావడం లేదు. అయినా చిన్నపిల్లాడిలా నీకు సంబంధాలు చూడడం ఏమిటి వెదుక్కోలేవా? తెగ చికాకుపడేది.

అవతలి వ్యక్తుల ప్రభావం ఒక్కోసారి నిర్ణయించుకునే శక్తిని దెబ్బతీస్తుంది. ఆనంద్ చాలా త్వరగానే ఆ విషయం గ్రహించాడు. ఒక శుభవేళ తన కొలీగ్‌ని రిజిస్టర్ మారేజ్ చేసుకుని ఇంటికి తీసుకొచ్చాడు. శాంతమ్మ రాగాలు తీసింది. తిట్టింది. యామిని దిగ్భ్రాంతిగా మొహం తిప్పుకుంది. ఆ ఇద్దరూ ఈ హఠాత్పరిణామాన్ని జీర్ణించుకోలేకపోయారు.

''అమ్మా ఈ అమ్మాయీ ఒంటరిదే. చాలా కష్టపడి పైకొచ్చిందమ్మా''

''మంచిది''

''పైగా భర్త నాలుగేళ్ళ క్రితం జాండిస్ వచ్చి పోయాడు.''

''సరే''

''మీరు ఆశీర్వదించకపోతే తట్టుకోలేను!'' ఆ అమ్మాయితో సహా ఇద్దరి కాళ్ళకీ నమస్కరించాడు. ఆనంద్ కళ్ళు ఎర్రబడ్డాయి. ఘనీభవించిన హృదయాలు కరగసాగాయి.

***

''అదీ భాయీ నా కథ. ఈరోజు మా ఇంకో అమ్మ పుట్టినరోజు'' తన స్నేహితులని డిన్నర్‌కి పిలిచిన ఆనంద్ ఒక్కసారి అన్నీ స్మరించుకున్నాడు.

''ఆనంద్'' ఆ మార్దవమైన పిలుపుకి లోపలికి పరిగెత్తి మెల్లగా ఆమెని నడిపించుకుంటూ వచ్చాడు.

ఆనంద్ సృష్టించిన ప్రపంచం నుండి మెల్లగా తేరుకుంటున్న మిత్రబృందం భక్తిగా ఆ స్త్రీ మూర్తికి చేతులు జోడించారు. చిరునవ్వుతో అందరినీ ఆశీర్వదిస్తున్నట్టు చేయి ఊపి ''కూర్చోండి నాన్నా!'' అంది మృదువుగా.

''పుట్టిన రోజు శుభాకాంక్షలమ్మా.''

''థాంక్యూ. నాకు ఎనభై నిండాయి. నేనిలా ఇంతకాలం ఆరోగ్యంగా బ్రతికి ఉన్నానంటే నా మానసపుత్రుడు.. అతని తల్లీ... భార్య అందరూ కారకులు. ప్రేమ ఇచ్చిన బలం...'' కృతజ్ఞతగా చూస్తూ వాళ్ళ ముగ్గురిని దగ్గరకు తీసుకుంది. ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి.

★

రచయిత ఫోన్: 04023055904

